

# విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి

**ఖమ్మం,మహా:** కనీస విద్యా ప్రమాణాలు ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలంలో మంగళవారం పర్యటించారు. మంచుకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థుల తెలుగు పద్యాలు, ఆంగ్లం చదివే పరిజ్ఞానాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ప్రభుత్వ ఆదేశాలనుగుణంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని విద్యాధికారులకు సూచించారు. అంతకుముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపి రూమ్, మందుల స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పాఠశాలలో



పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి విద్యార్థికి తెలుగు చదవడం, ఇంగ్లీష్ మాట్లాడటం అనర్గళంగా వచ్చేలా చూడాలని అన్నారు. పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేటట్లు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని, ఇందుకు ప్రారంభం నుండే ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. శిశువుల ఎదుగుదల మానిటరింగ్ నిరంతరం చేయాలని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ మహిళలకు వంద శాతం టీకాలు వేయించాలని అన్నారు. కలెక్టర్ పర్యటన సమయంలో జిల్లా విద్యాధికారి ఎస్. సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయురాలు కరుణ కుమారి, వైద్యులు ఉన్నారు.



## రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో అన్నదాతలు

**చింతకాని, మహా :** చింతకాని మండలంలో మంగళవారంరైతు నేస్తం కార్యక్రమాన్ని స్థానిక రైతు వేదిక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కార్యక్రమంలో నందు అన్నదాతలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ గొర్రెలకు సంబంధించిన వ్యాధులు, వాటి నివారణ గురించి, అదేవిధంగా యూరియా వాడకము, జొన్న పంట సాగు మొదలగు విషయాలపై శాస్త్రవేత్తలు రైతులుకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏడి విజయ్ చందర్,ఏవో మానస, ఏ ఈ ఓ లు కళ్యాణి,అంబటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,ఏటుకూరి రవి ,ఆలస్యం బసవయ్య,ఎల్లంపల్లి సతీష్, నన్నక అప్పారావు,అంబటి లచ్చయ్య ,ఆలస్యం శ్రీనివాసరావు, అప్పారావు ,నెల్లూరి రమేష్, ఎల్లంపల్లి చిన్నప్పారావు,తన్నీరు రామకృష్ణ, అంబటి శ్రీను, కోలేటి పెద్దబ్రహ్మం, క్లస్టర్ పరిధిలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## వరి పోలంలో భాస్వరం వాడకం తగ్గించాలి

**కూసుమంచి, జులై 1, మహా:** కూసుమంచి మండలంలోని గురవాయిగూడెం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి భాస్వరం కరిగించే బ్యాక్టీరియాపై నారు కట్టలు పిఎస్బి ద్రావణంలో ముంచే పద్ధతి గురించి క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భాస్వరం కరిగించు బ్యాక్టీరియాను వినియోగించడం వలన భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించి మొక్కకు అందుబాటులో స్థితిలోకి తీసుకురావడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పి.ఎస్.బి ద్రావణాన్ని విత్తన శుద్ధి ద్వారా, నారుకట్టలు ముంచే పద్ధతి ద్వారా ప్రధాన పొలంలో పశువుల ఎరువుతో కలిపి చల్లడం ఈ మూడు పద్ధతుల్లో ఏదో ఒక పద్ధతిని అనుసరించి వినియోగించవచ్చు అన్నారు. తద్వారా భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించడమే కాకుండా భాస్వరం ఎరువులపై పెట్టే ఖర్చును కూడా తగ్గించుకోవచ్చు అని తెలియజేశారు. నారు కట్టలు ముంచే పద్ధతిలో 20 నుండి 25 లీటర్ల నీటిలో 500 మిల్లీలీటర్లు పిఎస్బి ద్రావణాన్ని కలిపి ఎకరానికి సరిపడే నారు కట్టలను 20 నిమిషాల పాటు ముంచిన తర్వాత నాటు వేసుకోవాలి, ప్రధాన పొలంలో వాడే విధానంలో 100 కేజీల పశువుల ఎరువులో ఒక లీటర్ పి ఎస్.బి ద్రావణాన్ని లేదా ఒక కేజీ పీ.ఎస్.బి పొడిని కలిపి చల్లుకోవాలని సూచించారు. అనంతరం నానో యూరియా యొక్క ఉపయోగాలు మరియు వాడే విధానాన్ని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు రవీందర్, ప్రియాంక , సౌమ్య మరియు రైతులు పాల్గొన్నారు.



## డ్రైనేజీకి దిశా నిర్దేశం

**సత్తుపల్లి,మహా:** సత్తుపల్లి పట్టణం 18వ వార్డు పరిధిలో నెలకొన్న రోడ్ల దుస్థితి, డ్రైనేజీ సమస్యలను పరిశీలిస్తూ స్థానిక ప్రజల అభ్యర్థనలపై స్పందించిన నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగామయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సమస్యలపై స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "ఈ ప్రాంతంలో మురుగుకాల్వల అభావంతో ఇళ్ల నుంచి వచ్చే మురుగునీరు, వర్షాకాలంలో వరదనీరు రోడ్లపైకి వచ్చి నిలిచిపోవడం వల్ల తీవ్ర అపరిశుభ్రత ఏర్పడుతోంది. ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను తక్షణమే గుర్తించి, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపడతాం," అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నాయకత్వం ప్రజల కష్టాలను దగ్గర నుంచి చూసి వెంటనే పనులు ప్రారంభించే విధంగా అధికారులను ఆదేశించడంతో, స్థానికంగా ప్రజల్లో నమ్మకం పెరిగినట్లు భావిస్తున్నారు. రానున్న రోజులలో మిగిలిన వార్డుల సమస్యలను కూడా అధ్యయనం చేసి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని నాయకులు హామీ ఇచ్చారు.



## కూసుమంచి ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన ఎన్ఆర్ఐ ఫౌండేషన్ బృందం

**కూసుమంచి, జులై 1, మహా:** కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ప్రాథమిక పాఠశాలను ఎన్ఆర్ఐ ఫౌండేషన్ బృందం సభ్యులు మంగళవారం పరిశీలించారు. పాఠశాలకు సంబంధించిన వివరాలను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిస్థితిని ప్రధానోపాధ్యాయుడు టి. భాస్కర్ తెలిపారు. ఫౌండేషన్ తరపున పాఠశాలకు కొన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.